


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 15 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


## కుడా ఉందా?




- కుప్పలు తెప్పలుగా అనధికార వెంచర్లు, లేఅవుట్లు
- కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) పర్యవేక్షణా లోపం
- జిల్లా వ్యాప్తంగా 596 అక్రమ వెంచర్లు గుర్తింపు
- నోటీసులు జారీ..
- తదుపరి చర్యలు శూన్యం
- కుడా పరిధి ఎక్కువ..పని తక్కువ

**కడప - మేజర్‌న్యూస్**

జిల్లా అభివృద్ధి పట్టణీకరణలో భాగంగా కీలక పాత్ర పోషించాల్సిన కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఉందా? అనే అనుమానం కలుగుతోంది. ఉనికి కూడా కనిపించడం లేదు. కుడా ఉమ్మడి కడప జిల్లాలోని 51 మండలాలు, 9 పట్టణ స్థానిక సంస్థలలో 999 గ్రామాల పరిధిలో మొత్తం విస్తీర్ణం 14,182.41 చదరపు కిలోమీటర్లకు విస్తరించి ఉంది. ఈ పరిధిలోని కొత్త ఇంటి నిర్మాణాలు, లేఅవుట్‌లు, మాస్టర్‌ప్లాన్‌లన్నీ కుడా పరిధిలోకి వస్తాయి. కుడా అనుమతులు తప్పని సరి. కానీ ఏ ఒక్కరు కుడా ఉందన్న విషయాన్ని కూడా గుర్తించడం లేదు. కుడా నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే జిల్లాలో ఇష్టానుసారంగా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని 596 వెంచర్లు ఎటువంటి అనుమతులు లేకుండానే ఏర్పాటు చేసినట్లు కూడా చెబుతోంది. ఆ మేరకు జాబితా రూపొందించి నోటీసులు జారీ చేసింది.

ఉమ్మడి కడప జిల్లాను నగరాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా)ను ఏర్పాటు చేసింది. నగరాభివృద్ధిలో కుడా ఎంతో కీలకం.

మిగతా 2పేజీలో

## క్వాలిటీతో మెరుగైన ఇంధన సేవలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డితో కలిసి రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** క్వాలిటీ, క్వాంటిటీలో ఎక్కడా రాజీ లేకుండా ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ శాఖ నిర్వహణలో పెట్రోల్ స్టేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ...వార్త 2వ పేజీలో

## మీ నడవడికే విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు

ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**పెండ్లిమర్రి, వై.వి.యు., మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశలో నైపుణ్యతలను ఆర్జించి సమాజానికి ఉపయోగపడే ప్రభావవంతమైన మానవవనరుగా, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను మోసే రాయబారిగా నిలవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ...వార్త 2వ పేజీలో

## పురుగుమందుల దుకాణాల తనిఖీ

2లో

## వర్షాలకు దెబ్బతిన్న వరి పంట

నేలవాలిన వరి పంటను పరిశీలించిన జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వర్షాలకు నేల వాలిన వరి పంట లను జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు మూలే సుధీర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న దండ్లూరు, ఇల్లూరు గ్రామాలలోని వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వరి పంట చేతికందే సమయంలో కురిసిన వర్షాలకు పైరు నేల వాలడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో సకాలంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ జరుగు విత్తనాలు అందేవని ఇప్పుడు అధికారులు అధికారంలో ఉన్న నాయకులు అసలు రైతు గోడు ...వార్త 2వ పేజీలో

## వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం అమలుపై జిల్లా స్థాయి కమిటీ



**కడప - మేజర్‌న్యూస్:** కడప నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయు కాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు దేశంలోని ...వార్త 2వ పేజీలో

# కుడా ఉందా?

(మొదటి పేజీ తరువాయి)

కుడా చైర్మన్‌గా రైల్వేకోడూరుకు చెందిన ముక్కా రూపానందరెడ్డిని ప్రభుత్వం నియమించింది. వైస్ చైర్మన్‌గా జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కొనసాగుతున్నారు. మొదట జిల్లాలోని కడప మునిసిపల్ కార్పొరేషన్, ప్రొద్దుటూరు, రాయచోటి, మైదుకూరు, బద్వేల్, పులివెందుల మున్సిపాలిటీలు, మైదుకూరు, యర్రగుంట్ల, జమ్మలమడుగు, కమలాపురం నగరపంచాయతీలతో పాటు జిల్లాలోని 39 మండలాల్లోని 339 గ్రామాలను కుడాలో చేర్చారు. ప్రస్తుతం కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) మొత్తం విస్తీర్ణం ఉమ్మడి జిల్లాలోని 14,182.41 చదరపు కిలోమీటర్లు, 51 మండలాలు మరియు 9 పట్టణ స్థానిక సంస్థలలో 999 గ్రామాలకు విస్తరించింది. కుడా పరిధిలోని ఈ ప్రాంతాల్లో ఎటువంటి ఇంటి నిర్మాణం చేయాలన్న, లేవుట్‌లు, వెంచర్లు ఏర్పాటు చేయాలన్న అనుమతులు తప్పని సరి. ఆయా గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే కుడా పరిశీలించి అనుమతులు ఇస్తుంది. కానీ కుడా ఉనికే కనిపించకపోవడంతో అనుమతులు దేవుడెరుగు కుడా ఉందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. కేవలం కడప వంటి ప్రాంతాల్లో మాత్రమే వెంచర్లు, గృహ నిర్మాణాలకు అనుమతులు కోరుతున్నారు. మిగిలిన ప్రాంతాల్లో ఎటువంటి పర్మిషన్ లేకుండా కుప్పలు తెప్పలుగా వెంచర్లు వేస్తున్నారు. మట్టి రోడ్లు వేయడం స్థలాలు విక్రయించడం యథేశ్చగా సాగుతోంది. ఎటువంటి మౌళిక వసతులు కల్పించడం లేదు. జిల్లా వ్యాప్తంగా అక్రమ వెంచర్లకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. కుడా నిర్వహించిన విచారణలో జిల్లాలోని 39 మండలాల్లో 596 అక్రమ వెంచర్లు వెలిసినట్లు అధికారులు గుర్తించారు. వీరికి కుడా నోటీసులు జారీ చేసింది. ఆ తరువాత అడుగులు ముందుకు పడలేదు. ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు మున్సిపాలిటీ, గ్రామపంచాయితీల్లోని సిబ్బంది కూడా కుడాకు సహకరించడం లేదనే విమర్శలున్నాయి. దీంతో కుడాకు అందాల్సిన పన్నులు జమకావడం లేదు. ఫలితంగా పట్టణీకరణలో కుడా ఆశించిన అభివృద్ధి సాధించలేకపోతోంది.

## పురుగుమందుల దుకాణాల తనిఖీ

**ప్రభుత్వం అనుమతి పొందిన మందులను రైతులకు విక్రయించాలి**
**వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పురుగుల మందుల దుకాణదారులు రైతులకు ప్రభుత్వ అనుమతులు పొందిన మందులను విక్రయించాలని మండల ప్రభుత్వ అనుమతులు పొందినవ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారము మండల కేంద్రమైన దువ్వూరులోని పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. వినాయక మందుల దుకాణములో పలు కంపెనీలకు చెందిన మందులను శాంపిల్ తీసుకుని ల్యాబ్ కు పంపడం జరిగిందని ఏవో అమర్నాథ్ రెడ్డి తెలిపారు. రైతులకు కంపెనీ మందులనే వినియోగించాలని, ప్రభుత్వం అనుమతి లేని మందులను విక్రయించినట్లయితే ఆ దుకాణం పై కేసు నమోదు చేయబడునని తెలిపారు.


## మీ నడవడికే విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షించారు. మంగళవారం సాయంత్రం ఆయన విశ్వవిద్యాలయ విద్యార్థులతో అన్నమాచార్య సేనెట్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని తప్పక పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వై, వి. యు. నూతనంగా ఆవిర్భవించి నప్పటికీ అతి పాత విశ్వ విద్యాలయాల తో అన్ని అంశాల్లో పోటీ పడుతోందని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి మీ సలహాలు కూడా స్వీకరిస్తానని అన్నారు... విశ్వవిద్యాలయంలో లభించే వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ ప్రగతికి మీ సహకారం అవసరమన్నారు. ఈ సమావేశంలో వై వి యు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్వాలిటీతో మెరుగైన ఇంధన సేవలు

(మొదటి పేజీ తరువాయి)



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధన సేవా రంగంలో ప్రజలకు మెరుగైన.సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను భారత్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమలో ఇది మూడవ రెవెన్యూ పెట్రోల్ బంక్ అని, అలాగే జిల్లాలో కూడా మూడు పెట్రోల్ బంక్ లు నిర్వహణలో ఉన్నాయన్నారు. భవిషత్తులో ప్రొద్దుటూరు పట్టణంలో సీఎన్జీ ఫిల్లింగ్ స్టేషన్ కూడా క్ స్థాపించడానికి చర్యలు చేపడుతామన్నారు.

ఆర్థికంగా అత్యంత వేగవంతంగా జీఎస్టీ ఆదాయంలో ప్రొద్దుటూరు పట్టణంలో 20% భాగస్వామ్యాన్ని కలిగివుందన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో వినియోగదారులు అధికంగా ఉన్నారని.. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. భవిష్యత్తులో పొగలేని సిఎన్జీ ఇంధనాన్ని ప్రాచుర్యంలోకి తీసుకు వచేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతులు పండించే పంట ఉత్పత్తుల ద్వారా ఉత్పత్తయ్యే ఇథనాల్ ను కాలుష్య రహిత ఇందనంగా వినియోగదారులకు అందివ్వడం జరుగుతోందన్నారు.

**మెరుగైన సేవలు అందించండి..: ఎమ్మెల్యే వరద**

ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంస్థల నిర్వహణలో సేవలందించే పెట్రోల్ బ్యాంకుల్లో స్వచ్ఛమైన, నాణ్యమైన, కొలత పరంగా కూడా కచ్చితమైన పరిమాణంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ పెట్రోల్ బంక్ సర్వీసు లాభదాయకంగా జరిగేలా ప్రొద్దుటూరు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ ఆవరణలో హరిత ప్రొద్దుటూరు లో భాగంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, భారత్ పెట్రోలియం లిమిటెడ్ టెర్రిటరీ మేనేజర్ (నెల్లూరు) వేణుగోపాల్, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ అధికారులు, భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య విద్యను పేద విద్యార్థులకు భారంగా మారిస్తే సహించేది లేదు

**మెడికల్ కాలేజీల ప్రవేటీకరణపై ప్రజల్లో చైతన్యం తెస్తాం - వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైద్య విద్యను పేద విద్యార్థులకు భారంగా మారిస్తే సహించేది లేదని, మెడికల్ కాలేజీ ల ప్రవేటీకరణపై ప్రజల్లో చైతన్యం తెస్తామని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మెడికల్ కాలేజీ ప్రయివేటీక రణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శివాలయం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు డాక్టర్ కావాలనే కలను సాకారం చేసుకునేందుకు గానూ గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేయించారని, వాటిలో 5 పూర్తి చేయగా, 12 మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో నిర్మించాలని యోచిస్తోందని, దీని వలన వైద్య విద్య పేదలకు అందని ద్రాక్షలా మారుతుందని వివరించారు. ఇందుకోసమే పిపిపి విధానంలో టెండర్లు తీసుకున్న వారికి తమ ప్రభుత్వం రాగానే రద్దు చేస్తామని మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలిపారన్నారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా తమ వంతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా సుమారు 70 వేల మంది నుంచి సంతకాలను సేకరించేలా ప్రణాళిక చేసుకున్నామన్నారు. నేడు మున్సిపల్ పార్క్ వద్ద సంతకాల సేకరణ చేయడంతో పాటు, ప్రతి వార్డు, గ్రామంలో కూడా తమ నాయకుల ద్వారా ప్రజలకు విషయాన్ని వివరించి, సంతకాల సేకరణ చేసి గవర్నర్ కు అందించి, పిపిపి ని ఆపే చర్యలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన ప్రజలు, మునిసిపల్ వైస్ చైర్మన్లు, పలువురు వై.యస్.ఆర్.సి.పి కౌన్సిలర్లు, పలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్షాలకు నేలవాలిన వరి పంట

(మొదటి పేజీ తరువాయి)



పట్టించుకోవడంలేదని అన్నారు. రైతులను ఆదుకునే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి వ్యవసాయ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మేకల వీర భాస్కర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శుల వర్క్ షాప్‌లో పాల్గొన్న రెడ్యం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** తాడేపల్లిలోని వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఆఫీస్‌లో మంగళవారం రాష్ట్ర కార్యదర్శుల (పార్లమెంట్) వర్క్‌షాప్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం-బద్వేలు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నాయకత్వం ఇచ్చిన సూచనల మేరకు రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తామన్నారు.పార్టీ బలపరచడం, బూత్ స్థాయిలో కార్యకర్తల చైతన్యం, రాబోయే ఎన్నికల వ్యూహాలు, ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనేతలు, రాష్ట్ర కార్యదర్శులు, పార్లమెంట్ స్థాయి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వాయుకాలుష్యం కలిగిన 132 నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళిక బద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినదన్నారు. వాటిలో కడప నగరం ఒకటని, ఈ ప్రాంతంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూలకారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యా చరణ ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణకు నగరంలో పెద్దఎ త్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, వాహనాల ద్వారా కాలు ష్యం వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్రపై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా (ఎన్‌ఎ ఏ పి)కడపకు నగరానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో కడప మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టిన వివిధ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. పెండింగ్లో సీసీ రోడ్లు, ప్లాంటేషన్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.కడప నగరంలో వాయు కాలుష్య పర్యవేక్షణకు ఆరు ఆపరేటింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయని తెలిపారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం 2019 సం ప్రకారం వాయు కాలుష్యాన్ని 20% నుంచి 30% శాతం తగ్గించాలని లక్ష్యంగా నిర్దేశించగా 2024 సంవత్సరానికి సంబంధించి 28%, 2025 సం అక్టోబర్ వరకు 21 శాతం సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం కడప కాలుష్య నియంత్రణ బోర్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన దీవాలి ఎకో ఫ్రెండ్లీ గిఫ్ట్స్ పోస్టర్స్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, పర్యావరణ ఇంజనీరింగ్ అధికారి సుధా కురుభ, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల వారోత్సవాలు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప లోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, నకాష్ వీధి, కడప ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వాణి, డిస్ట్రిక్ట్ కోఆడినేటర్ శోభా రాణి అధ్యక్షతన అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకి వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లకు ఉన్న హక్కులు చదువు ప్రాముఖ్యత పిల్లల చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం వాణి సిడిపిఓ మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్సహించవలసిన బాధ్యత అందరి పైన ఉందని, బాలికలు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉన్నప్పుడు ఏమైనా సాధించగలరని తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం తీసుకోవటం లో అవగాహన కలిగి ఉండాలని, ఆడపిల్లలకు విద్య యొక్క ప్రాధాన్యత ఎక్కువగా కలదు. చదువుకుంటే అన్ని రంగాలలో కూడా ముందంజలో ఉంటారు. పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రతి రంగంలో కూడా ఉన్నత స్థానంలో చాలామంది ఉన్నారు. మనోధైర్యం ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ సునీత రాజు మాట్లాడుతూ బాలికల యొక్క విద్య ఆరోగ్యం రక్షణ చట్టం వంటి వాటిపై అవగాహనా కలిగి ఉండాలని తెలియచేసారు. శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు పిల్లల కొరకు అవుతున్నటువంటి పథకాలు సేవలు గురించి తెలియజేశారు.

## ఆలోచన శక్తిని పెంచేందుకు ప్రోత్సాహం

### 2025 -చెకుముకి సైన్స్ సంబరాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లోని శాస్త్రీయ, ఆలోచన శక్తిని పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆ వేదిక జిల్లా నేతలు శివరామ్, బాల బయన్న లు వెల్లడించారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 2025 -చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 8,9,10 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో పరిక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 18న పాఠశాల స్థాయిలో జరిగే పరిక్షల్లో పాల్గొని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే నవంబర్ 1న మండలస్థాయి, 23న జిల్లా స్థాయి, డిసెంబర్ 12-14న రాష్ట్రస్థాయి పరిక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగాంజనేయులు, యూటిఎఫ్ నేత శ్రీనివాసులు, పీజీటీ ఆవుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద రెండవ రోజు కార్యక్రమాన్ని జనవిజ్ఞానికి వేదిక జిల్లా కార్యదర్శి పల్లా వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు వెంబడి పోలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల పక్షాన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ మాట్లాడుతూ నాయన పల్లి ,అక్కే గుండ్ల, సావిశెట్టి పల్లె, వరి కుంట్ల నాయన పల్లి గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను అర్హత కలిగిన వారికి ఇప్పించేందుకు రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. అందుకు తాసిల్దార్ స్పందిస్తూ భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ జరుగుతుందని, తదుపరి అక్కి గుండ్ల పొలంలో ఉన్న భూములను రీ సర్వే చేయించి అర్హత కలిగిన వారికి భూములను కేటాయిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, వరి కుంట్ల బాబు, రాజశేఖర్ , బాలజోజీ, సత్యరాజ్, అభిషేక్, అజయ్, మరియమ్మ, స్మైలీ, సారమ్మ, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ మంజులరెడ్డికి డాక్టరేట్



పులివెందుల, మేజర్‌న్యూస్: వైఎస్ మంజు లరెడ్డికి గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివర్శిటీ(వీఎస్ఎఫ్టీఆర్) గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. వైఎస్ మంజుల రెడ్డి ఇంగ్లీష్ లిటరేచర్లో నార్త్ ఈస్ట్ ఇండియా నుంచి ముగ్గురు రైటర్స్ను తీసుకుని ఈకోస్ అక్రాస్ జనరేషన్స్ అనే అంశంపై రీసెర్చ్ చేశారు. మన పూర్వీకులు ఎలా ఉండేవారు, ప్రస్తుతం మనం ఎలా ఉన్నాం, ఫ్యూచర్లో మన జనరే షన్ ఎలా ఉండబోతుంది. ఈ డిఫెరెన్స్ను ఎలా ఫిలప్ చేయాలి, తద్వారా గొడవలు, ఇతర అంశాల నివారణ ఎలా ఉండవచ్చుననే అంశాలపై వైఎస్ మంజులరెడ్డి, రీసెర్చ్ చేయడం జరిగింది. ఇందుకుగానూ విజ్ఞాన్ యూనివర్శిటీ ఆమెకి గౌరవ డాక్టరేట్ను ఈనెల 7వ తేదీన డిక్లరేషన్ చేయడం జరిగింది.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

### పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని రాణి వనంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. అనంతరం గుండెపోటు వచ్చిన వ్యక్తిని ఎలా కాపాడాలో సిపిఆర్ చేసే విధానంపై పిల్లల చేత డ్రామా ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఓబులేసు, రవిశంకర్ రాజు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లను పరిశీలించిన వైద్యాధికారి డాక్టర్ రమేష్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్నా క్యాంటీన్లు ప్రజలకు నాణ్యత శుభ్రంతో కూడిన భోజనాన్ని అందించాలని ప్రజా వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆదేశించారు. మంగళవారం నగర పరిశీలనలో భాగంగా పాత బస్టాండ్ లోని అన్న క్యాంటీన్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అన్న క్యాంటీన్ లో ప్రజలు అన్నం తిన్న తర్వాత ప్లేట్లలో ఉన్న వ్యర్థాలను ఒకచోట వేసి క్యాంటీన్ శుభ్రంగా ఉంచాలని అక్కడ సిబ్బందికి సూచించారు. అన్నం వడ్డించే ప్లేట్లు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.ఎల్.బి. పరీక్షల తనిఖీలో వై.వి.యు. వి.సి.



**పెండ్లిమర్రి, వై.వి.యూ, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న" లా" సెమిస్టర్ పరీక్షలను నూతన ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మంగళవారం తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య జి.కాత్యాయని వివరించారు. ప్రస్తుత పరీక్షకు 503 మంది హాజరయ్యారని 67 మంది విద్యార్థులు గైరు హాజరయ్యారని తెలిపారు. అతిపెద్ద పరీక్షల హాల్ ను వీసీ పరిశీలించారు. వీసీ వెంట కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్వీ. కృష్ణారావు ఉన్నారు. పరీక్షల విధుల్లో పరీక్షల అబ్జర్వర్ డా. గణేష్ నాయక్, సహాయ పరీక్షల అధికారులు డా.టి. లక్ష్మీప్రసాద్, డా.మునికుమారి, సిబ్బంది పి.చంద్రమౌళి పాల్గొన్నారు.


## జగన్ పాలనలో ప్రజలకు జరిగిన లబ్ధిని తెలపాలి

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జగన్ పాలనలో ప్రజలకు జరిగిన లబ్ధి ని తెలపాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం పురపాలక సంఘ 2వ వార్డు నందు పార్టీ కమిటీల ఏర్పాటు సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనుభంద విభాగాల పార్టీ కమిటీలలో ఉండే సభ్యులకు మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లభించే ప్రయోజనాలను క్లుప్తంగా ఒకటో వార్డు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ ద్వార్షల భారతి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్సల భాస్కర్ రెడ్డి, వార్డు ఇంచార్జ్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు గురునాథ రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ జైస్టాది శారద, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, జయంతి, గరిశపాటి లక్ష్మీదేవి, అంగన్వాడి అధ్యక్షురాలు గజ్జల కళావతి, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు పార్వతి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మైదుకూరు మున్సిపల్ ఏఈ నిరంజన్ రెడ్డికి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, సిపిఐ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి. భాస్కర్ ఆధ్వర్యంలోవినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్( ఎఐటియుసి) రాష్ట్ర సమితి. అక్టోబర్ -13 నుండి 30 తేదీ వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించవలెనని దశల వారి ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే నవంబరు -3 నుండి సమ్మె చేయనున్నట్లు తెలిపారు.డిసెంబర్ -7-2023న ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతో సమ్మె విరమణలో భాగంగా చేసుకున్న ఒప్పందం ప్రకారం వర్క్ ఆఫ్ నేచర్ ను బట్టి ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బందికి, స్వీపర్స్ కు పెంచిన జీతాలను వెంటనే అమలు చేయాలని, 12వ పిఆర్సినీ వెంటనే ప్రకటించి 30% మధ్యంతర భృతిని ఇవ్వాలని, మరణించిన, రిటైర్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను అవుట్సోర్సింగ్ విధానంలో నియమించవలెనని, డైలీ వేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించవలెనని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, ఇతర కార్మికులందరినీ అర్హతను బట్టి వారిని పర్మనెంట్ ఉద్యోగులుగా నియమించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, పర్మనెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని చేయుచున్న దశలవారి పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ -3 నుండి చేయదలచిన మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎ ఐ టి యు సి, సిపిఐ పూర్తి అండగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పి. వెంకటసుబ్బయ్య, కె. హరి ప్రసాద్, ఆలీ, ఏ. ఆదినారాయణ, ఎస్. చంద్రాయుడు, పి. కళ్యాణ్, బి. రాజారావు, సి. శీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారైటి విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ లో ఉద్యోగాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరాబాదుకు చెందిన ప్రముఖ కంపెనీ జెంట్రీల్యాబ్స్ వారు బీటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచ్ల విద్యార్థులకు ఏఐ/ఎమ్మెల్ ఇంజనీర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సి.ఎస్.ఈ బ్రాంచ్ నందు హెప్సీబా, తేజశ్రీ, గురు జోష్ణ, మహమ్మద్ జాఫర్ ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి నాలుగు లక్షల వేతనం ఇవ్వబడుతుందని టిపిఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఏ. వెంకటేశ్వర్ రెడ్డి, హెచ్.ఓ.డి లు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# రాయలసీమకు తీరని ద్రోహం

**– మోడీ, బాబు లకీ బహిరంగ సభ చేసే నైతిక హక్కు లేదు – రాయలసీమ సమస్యలపై స్పష్టత ఇవ్వాలి**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని నవ మోసాలు చేశారని, మోడీ, బాబు లకు బహిరంగ సభ ఏర్పాటు చేసే నైతిక హక్కు లేదన్నారు. కనీసం కర్నూలు బహిరంగ సభలో నైనా ఆయా సమస్యలపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలని, కానీ వీరి పాలనలో ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంతో పాటు రాయలసీమకు ప్రత్యేక హోదా సంజీవిని లాంటిదని, పదకొండు ఏళ్లు గడుస్తున్నా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులివ్వాలని, ఆ నిధులు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం రాయలసీమకు అన్యాయం చేసిందన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం ఓడరేవు ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై అతిగతి లేదన్నారు. కడప, మదనపల్లి, బెంగళూరు బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని గత కాంగ్రెస్ ప్రభుత్వం కొంతవరకు పూర్తి చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆ రైలు మార్గాన్ని రద్దు చేసిందన్నారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు శ్రీకాళహస్తి దగ్గర ఉన్న వరం విద్యుత్ పరికరాల ప్రాజెక్ట్ ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసిందన్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాయడం దురదృష్టకరం అన్నారు. తెలుగుగంగా, గాలేరునగరి, వెలుగొండ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింటే సమస్యలన్నీ పరిష్కారం అయ్యేదన్నారు. రాయలసీమ పట్ల చిత్తశుద్ధి ఉంటే బహిరంగ సభలో వీటిపై ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**– తాళ్లపల్లి పిహెచ్సి సిహెచ్ఓ దేవి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని తాళ్లపల్లి పిహెచ్సి సిహెచ్ఓ దేవి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో కలిగే మార్పులు, సరైన వ్యాయామం లేక అధిక శాతం గుండె పోటుకు గురవుతున్నారని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుండెపోటు వచ్చినప్పుడు వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చున్నారు. సిపిఆర్ విధానాన్ని విధ్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## 16న గుండె వైద్యులు రాక

**– అందుబాటులోకి ఇసిజీ, 2డి ఇకో సేవలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఈనెల 16న గుండె సంబంధిత వైద్యుడు డా.ఎన్ శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటా యన్నారు. ఇసిజీ, 2డి ఇకో తదితర సేవలు ఉన్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# 13 ఏళ్ళు పూర్తి చేసుకున్న.. డా.హుస్సేన్ డెంటల్ కేర్..!

**ఈహెచ్ఎస్,డబ్ల్యూజెహెచ్ఎస్ ద్వారా నగదురహిత చికిత్సలు – సేవాభావంతో వందలాది ఉచిత దంత వైద్య శిబిరాలు**



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఎర్రముక్కపల్లి పెట్రోల్ బంక్ ఎదురుగా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ డి. హుస్సేన్ ఆధ్వర్యంలో డాక్టర్ హుస్సేన్ డెంటల్ కేర్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. ఆధునిక దంత వైద్య రంగంలో డాక్టర్ హుస్సేన్ కు 13 సంవత్సరాల విశేష అనుభవం ఉంది. సామాజిక సేవా దృక్పథం కలిగిన ఆయన పాఠశాలలు, కళాశాలలు, మురికివాడల్లో వందలాది ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులకు, పేదలకు బ్రష్ లు, పేస్టులు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక దంత వైద్య సేవలను అందిస్తూ వారి ఆదరణ చూరగొంటున్నారు. డాక్టర్ హుస్సేన్ డెంటల్ కేర్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆయన సూర్య ప్రతినిధితో ముచ్చటించారు. గత 13 సంవత్సరాలుగా తమ ఆసుపత్రిని ఆదరిస్తున్న జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు. కాలానుగుణంగా దంత వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్స్ కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పథకం అందుబాటులో ఉంది. జర్నలిస్టుల కోసం వర్కింగ్ జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం కూడా కలదు. ఆయా పథకాల ద్వారా వారితో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ నగదు రహిత




వైద్య చికిత్సలు అందిస్తున్నాం. దంత సమస్యలు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయవద్దు. వెంటనే వైద్యున్ని సంప్రదించడం ఉత్తమం. చాలామంది నిర్లక్ష్యం చేసి సమస్యను పెంచుకుంటారు. సాధారణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యున్ని సంప్రదించాలి. తమ డెంటల్ కేర్ లో అనుభవం కలిగిన వైద్య సిబ్బంది, అత్యాధునిక దంత వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారికి తక్కువ ఖర్చుతోనే దంత వైద్య చికిత్సలు అందిస్తున్నాం.తమ ఆసుపత్రి లో ఓ.పి.జి.,ఆర్వీజి (ఎక్స్ రే),అపెక్స్ లొకేటర్,లేజర్ వంటి అత్యాధునిక పరికరాలతో, మెరుగైన,నాణ్యమైన దంత వైద్య చికిత్సలు అందిస్తున్నాం. దంత వైద్య చికిత్సలు కావలసినవారు డాక్టర్ హుస్సేన్ డెంటల్ కేర్ అండ్ ఇంప్లాంట్ సెంటర్, సెల్ నెంబర్ 7386212995.ను సంప్రదించాలని డాక్టర్ హుస్సేన్ కోరారు

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని కదిరోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ లో గత నెలలో కౌన్సిలర్ కోడి రమణ, సతీమణి రాధాల కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళల వివాహ వేడుకలు జరిగిన విషయం విధితమే, అయితే వివాహ వేడుకలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డివివాహ వేడుకలకు హాజరుకాని తరుణంలో మంగళవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోడి రమణ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీభవ, అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలోకుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**– వైద్యుల నిరసనకు సిబ్బంది మద్దతు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా వైద్యులు చేపట్టిన నిరసనకు తాళ్లపల్లి పిహెచ్సి సిబ్బంది మద్దతు పలికారు. మంగళవారం పిహెచ్సి ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్యుల సమస్యలు, వైద్య ఆరోగ్య శాఖలోని ధీర్ఘకాల సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులతో సేవలు అందిస్తున్న, వీరికి సరైన గుర్తింపు, ప్రోత్సాహం అందకపోవడం బాధాకరమన్నారు. వైద్యుల హక్కులపై, ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పులివెందుల లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విస్తరిస్తున్న కాంగ్రెస్ పార్టీ..



**పులివెందుల మేజర్‌న్యూస్ :** నేడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆదేశాల మెరకు నగర అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి నేతృత్వంలో ఓటర్ల జాబి తాలోని అవకతవకలను నిరసిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రచారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పులివెందుల కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి వెల్లడించారు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమిపై విమర్శలు చేస్తూ, ప్రజల ఓట్లను దోచి మూడోసారి అధికారంలోకి వచ్చినట్టు కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాల్లో లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించడం, నిజమైన ఓట్లను తొలగించడం వల్ల ప్రజాస్వామ్యం అవమానించబడిందని, నిజమైన ఓటర్లు తమ హక్కులను వినియోగించలేకపోతున్నారని బోనాల ఖాదర్ వల్లి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్,మహిళా నాయకులు విజయ, నాయకులు చంద్రబాబు,ఆదిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందని, నారావారి సారా తో రాష్ట్ర ప్రజలు నాశనమవుతున్నారని, కూటమి ప్రభుత్వంలో రైతన్న కుదేల్ అవుతున్నాడని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుంది అన్నారు. రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# అభివృద్ధికి అగ్రగామిగా వై.వి.యు.ను నిలపండి

## నూతన ఉప కులపతికి ఆర్ఎస్ఎఫ్ విన్నపం



**పెండ్లిమర్రి వై వి యు మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయాన్ని అగ్రస్థానంలో ఉండేలా అభివృద్ధి చేయాలని, నూతన వి. సి. గా నియమితులైన బెల్లంకొండ రాజశేఖర్ గారికి శాలువా కప్పి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్. మంగళవారం వైవియు లోని విసి ఛాంబర్ లో ఆయనను కలిసారు. వైవియు అభివృద్ధి కోసం ఆర్ఎస్ ఎఫ్ ముద్రించిన కరపత్రం ను విసి గారికి అందజేశారు. వైవియు అభివృద్ధి కోసం ఆర్ఎస్ఎఫ్ చేస్తున్న పోరాటం గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా. డి.యం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ వైవియు అభివృద్ధి చెందుతున్న యూనివర్సిటీ లల్లో ముందుంటూ, పరిశోధనల్లో, భోదనల్లో మంచి ఫలితల్లో వుంది. కానీ వైవియు అభివృద్ధి లో అనుకున్న స్థాయి లో జరగలేదని, రెగ్యులర్ విసి గా వచ్చిన మీరు వైవియు ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. వైవియు లో నిర్మాణ దశలో ఆగిపోయిన ప్రధాన పరిపాలన భవనం, మేనేజ్మెంట్ బ్లాక్, 700 ఎకరాల వైవియు చుట్టూ ప్రహరీ గోడ, హాస్పిటల్ నిర్మాణం పూర్తిచేయాలని, అదేవిధంగా వైవియు అధికారిక డిపిఆర్ ప్రకారం విసి బంగ్లా 2.50కోట్ల రూ. రిజిస్ట్రార్ బంగ్లా కు 1.50 కోట్ల రూ., టీచింగ్ ఫ్యాకల్టీ నివాస సముదాయలకు 5.50 కోట్ల రూ., నాన్ టీచింగ్ సిబ్బందికి నివాస సముదాయలకు 4.50కోట్ల రూ., ఇంకా ఇండోర్, ఓపెన్ ఆడిటోరియం, స్కూల్, గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాల్సి వుంది, ప్రభుత్వాల, అప్పటి వైవియు అధికారుల నిర్లక్ష్యం వలన సాధ్యం కాలేకపోయింది. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మీరైనా వైవియుని అభివృద్ధి చేయాలన్నారు. అదేవిధంగా వైవియులో ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా, బి. ఎడ్ కోర్సు లను కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివ ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చని మోడీ ఏపీలో పర్యటించే అర్హత లేదు పిసిసి సభ్యులు అన్వర్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని వాగ్దానం చేసి రాష్ట్ర ప్రజలను ఏమారుస్తున్న ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించే హక్కు కోల్పోయారని, వెంకన్న సాక్షిగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి రాష్ట్రంలో పర్యటించాలని లేదంటే వెనక్కి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ పేర్కొన్నారు. గత 11 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేస్తూ హామీలన్నీ గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలను తమ వైపుకు తిప్పుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కొన్ని రాజకీయ పార్టీలను తమ గుప్పెట్లో పెట్టుకొని బొమ్మలాట ఆడిస్తున్న మోడీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 లో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తట్ట మట్టి తీసుకువచ్చి, మరలా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఇంకో తట్ట మట్టి తెచ్చి రాష్ట్ర ప్రజలను ఏ మారుస్తూన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా జీఎస్టీ ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు సామాన్యులపై భారం మోపి నేడు బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ తగ్గించామని చెప్పడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. గత ఎనిమిదేళ్లుగా జీఎస్టీ పైన తీసుకున్న రుసుం ఏ దోస్తుకు వెళ్ళిందో దేశ ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. ప్రత్యేక హోదా హామీ నెరవేరిస్తేనే ఇక్కడ పర్యటించే అర్హత ఉందని, లేదంటే వెనక్కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు.

# రేకలకుంట పంచాయతీలో డ్రైయినేజీ సదుపాయాల పరిశీలన



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం రేకల కుంట పంచాయతీ పరిధిలోని టి.రామాపురం, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బి.మఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సబ్బారెడ్డి సూచనలతో, గ్రామాలలో డ్రెయినేజీ కాలువల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు, నాయకులు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యుసిఇ విభాగం ఏఈ వెంకటేశ్వర్లు, రేకలకుంట పంచాయతీ సచివాలయ సెక్రటరీ శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ ఏఈ నాగార్జునలు డ్రెయినేజీ లైన్లను పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాలపై నివాసితులతో చర్చించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు కార్యక్రమంలో గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, గంగన్న, మధు, రాజారత్నం,దాసు, డెన్ని, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లె జడ్ పి పాఠశాలలో విద్యార్థులకు" కంటి పరీక్షలు



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అయ్యవారిపల్లె సచివాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు మంగళవారం అప్తమాలజీ అధికారి చంద్రమౌళి కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో చదువు చున్న విద్యార్థులను 120 మందిని పరీక్షించగా" ఇద్దరికి విటమిన్ ఎ"లోపం ఉన్నట్లు మరియు 5మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు చంద్రమౌళి తెలియజేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంఘం వారి తరపున ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య,సూపర్ వైజర్ టి.ప్రసాద్, పాఠశాల హెడ్ మాస్టర్ గోపీనాథ్ , ఫిజికల్ డైరెక్టర్ వివి శివారెడ్డి,ఉపాధ్యాయులు, ఎ ఎన్ యం సింధు, ఆశా కార్యకర్తలు కుమారి, పార్వతీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల పరిధిలోని బిదినం చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పైడిపాలెం గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే విస్తృతంగా నిర్వహించడమైనది.సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నారా అనే విషయాన్ని విచారించి, మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి ప్రాంగణాలు, నీటి ట్యాంకులు, కుండీలు, డ్రములు వంటి చోట్ల నిల్వ నీటిలో దోమల లార్వా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి, లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సిద్దయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వృద్ధి అధికంగా ఉంటుంది. అందువల్ల ప్రజలు తమ ఇళ్లలో నిల్వ నీటిని తరచూగా ఖాళీ చేయాలి, నీటి ట్యాంకులకు మూతలు పెట్టాలి, దోమల నుండి రక్షణ కోసం దోమతెరాలు వాడాలి అని సూచించారు. అలాగే, జ్వరం వచ్చినప్పుడు తక్షణం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు సిద్దయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, సి. హెచ్.ఓ పవిత్ర, ఆరోగ్య కార్యకర్త నాగలక్ష్మి, ఆశా కార్యకర్త ఉమా పాల్గొన్నారు.

# విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు

## -ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీ కళ్యాణ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో ఆడపిల్లల శాతం తగ్గిపోతుందని తల్లిదండ్రులు ఆడ, మగ పిల్లలు ఇద్దరు సమానమేనని అన్నారు. ఆడపిల్లల చదువును ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వివాహం 21 సంవత్సరాలు నిన్న తర్వాతనే చేయాలని అన్నారు. జీవన నైపుణ్యాలు తెలుసుకోవాలని తెలిపారు. ఎవరైనా ఆడపిల్ల అని స్కానింగ్ చేయించుకొని అబార్షన్ చేస్తే చట్టరీత్యా నేరమని అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 అమలులో ఉందని అన్నారు. ఎవరైనా స్కానింగ్ చేయించుకుంటూ పట్టుపడితే రూ.1000 అపరాధ రుసుముతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి పట్టుబడితే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు రూ. 50 వేలు అపరాధ రుసుము విధిస్తారని తెలిపారు. అనంతరం భ్రూణ హత్యల సతరిత్యా నేరమని ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లను చదివించండి సేవ్ గర్ల్స్ చైల్డ్ ఆడపి ల్లలను పుట్టినిద్దం ఎదగనిద్దాం అనే నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ హెల్త్ సూపర్వైజర్ రవిశంకర్ రెడ్డి సుభద్రమ్మ ఆరోగ్య కార్యకర్త గంగాభవాని అంగన్వాడి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాజమాన్యం మొండి వైఖరిని విడిచి పెట్టాలి

**- విద్యుత్ ఉద్యోగులు కార్మికుల పోరాటం మరింత ఉధృతం - నేటి నుంచే నిరవధిక సమ్మె ప్రారంభం**

**- కార్మిక సమస్యల పరిష్కరించాలని జేఏసీ డిమాండ్**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికుల పట్ల యాజమాన్యం మొండి వైఖరిని విడిచి కార్మిక సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డాక్టర్ ఎం వి ఆర్ ఆర్టీపీపీలోని పవర్ హౌస్ గేటు వద్ద జేఏసీ ఆధ్వర్యంలో వర్క్ టు రూల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం రెండుసార్లు జేఏసీ నాయకులతో చర్చలు జరిపిన ఏ సమస్య పైన స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికుల న్యాయమేనా కోరికలను అంగీకరించడంలో యాజమాన్యం ఇంత మొండిగా వ్యవహరించడం అన్యాయం అన్నారు. మేము లాభాల్లో వాటా, సోలార్ లో వాటా , బొగ్గు కొనుగోలులో కమిషన్ అడగలేదని మేము అడుగుతున్నది కేవలం న్యాయం మాత్రమే అని నాయకులు ఘాటుగా ప్రశ్నించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను సంస్థలలో విలీనం చేసి నేరుగా వేతనాలు చెల్లిస్తే సంస్థలకు ఎటువంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. బ్రోకర్లకి చెల్లించే కమిషన్ రూపంలో సంవత్సరానికి దాదాపు రూ.200 కోట్లు నష్టం తప్పుతుందని వివరించారు. థర్డ్ పార్టీసిస్టం అనేది



కార్మికుల కష్టార్జిత వేతనాలపై మధ్యవర్తులు లాభపడే వ్యవస్థ. సంస్థలలో విలీనం చేస్తే కార్మికులకు భద్రత సంస్థలకు నిబద్ధత లభిస్తుందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య, జేఏసీ ప్రాంతీయ చైర్మన్, కన్వీనర్ లు మహేశ్వర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి ,రమణయ్య ,పి వీ కృష్ణయ్య, మాధవరెడ్డి ,కాజా ,గంగాధర్ కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు జయన్న, రాము, శివరాం, రమణమూర్తి ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలన



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డిస్ట్రిక్ట్ టీబి అండ్ లెప్రసి ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ రవిబాబు డబ్ల్యూ హెచ్ ఓ టీం సభ్యులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. మండల పరిధిలో ఉన్న టిబి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీసి రికార్డులను పరిశీలించారు.టీబి రోగులకు సక్రమంగా మందులు అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి పై అరా తీసి సక్రమంగా మందులు వాడుతున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, సిహెచ్ఓ లక్ష్మీదేవి,హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి,ఎం పి హెచ్ ఎస్ రెబక శేఖర్ పాల్గొన్నారు.

# పురుగు మందులు మరియు ఎరువుల వాడకం వలన నేల నిస్సారమై, నీటి, పర్యావరణ కాలుష్యం జరిగి అనేక అనారోగలకు గురి అవుతున్నారు

కావున ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విదాలయం వారం రోజుల పాటు (13వ తేది నుంచి 17 వ తేది వరకు) జీవన వరువుల అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తేలిపారు. అధిక రసాయన ఎరువులు వాడకం వలన భూమిలోని జీవరాశులలో అతి ముఖ్య సముదాయమైన సూక్ష్మ జీవులపై ప్రభావం పడి వాటి సంఖ్య తగ్గుతూ ఇవి జరిపే రసాయన చర్యలపై గణనీయమైన మార్పులు సంతరించుకొనుచు భూమికి ఉన్న సహజ గుణాలు మరియు నేల ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షీణించుటకు దోహద పడుచున్నది. వ్యవసాయంలో అధిక మొత్తంలో ఈ రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకం వలన భూమిలోపల మరియు ఉపరితలంపై ఉన్న పర్యావరణం కాలుష్యం అగుటయేగాక రైతుకు పెట్టుబడి విషయంలో అధికమైన భారం కూడా పడుచున్నది. ఈ నేపథ్యంలో మన వ్యవసాయ రంగంలో సమన్వయ సమగ్ర భూసార సంరక్షణ పద్ధతి ఎంతో ముఖ్యమైనదిగా గుర్తించటం జరిగింది. దీనిలో సేంద్రియ ఎరువులు వాడకంతో పాటు జీవన ఎరువుల వాడకం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నది. జీవన ఎరువులు అనగా భూమిలో ఉన్న సూక్ష్మ జీవులలో మొక్కలకు పోషక పదార్థాలను మరియు పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. ఈ సూక్ష్మ జీవులు పంటకు కావాల్సిన పోషక పదార్థాలను ప్రకృతిలోని సహజసిద్ధమైన వనరుల నుండి అందించే గుణమును కలిగి ఉండును. దానికి అనుగుణమైన మార్పులను భూమిలో కలుగజేయును. జీవన ఎరువులు భూమిలో వేసినప్పుడు వాటిలో ఉన్న సూక్ష్మజీవుల సంఖ్య అనూహ్యంగా పెరిగి మొక్కలు చురుకుగా పెరగడానికి వివిధ పోషకాలతో పాటు అవసరమైరన హార్మోన్లను, విటమిన్లను అందించును. జీవన ఎరువులు సహజ సిద్ధమైనవి. వాటి వలన వాతావరణ కాలుష్యం జరుగదు. పంటకు హాని చేయవు. వీటి వాడకం ద్వారా రసాయన ఎరువుల మోతాదు కొంత మేర తగ్గును. తక్కువ ఖర్చుతో అధిక ఫలితం పొందవచ్చును. వీటిలో ముఖ్యమైనవి (ఎ) నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులు రైజోబియం.అజటోబాక్టర్.అజోస్పైరిల్లమ్. నీలి ఆకుపచ్చ నాచు. అజొల్లా - అనాబినా. అసిటో బాక్టర్. ఫ్రాంకియా. భాస్వరంను అందించే జీవన ఎరువులు . ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్ బాక్టీరియా (ఫాస్ఫో బాక్టీరియా) . ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్ పంగై (ఫాస్ఫోఫంగై) జీవన ఎరువు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు: జీవన ఎరువు ప్యాకెట్ ఎండ వేడి తగలని నీడ ప్రదేశంలో నిల్వచేయవలెను. రైతు వాడే జీవన ఎరువు ప్యాకెట్ పంటకు సరైనదై ఉండవలెను. ఉపయోగించే




జీవన ఎరువు ప్యాకెట్పై ఉన్న గడువు తేదీ లోపల మాత్రమే ఉపయోగించవలెను.రసాయనాలతో విత్తన శుద్ధి చేసుకొనేటప్పుడు విధిగా 24-48 గం వ్యవధి ఉండవలెను. రసాయన ఎరువులతో కలిపి జీవన ఎరువులు వాడరాదు. సమర్థవంతంగా పనిచేయుటకు నాణ్యతగల కల్చరు వాడుకొనవలెను. పైరుకు నిర్దేశించబడిన జీవన ఎరువును పొలములో తగినంత తేమ ఉన్నప్పుడు వాడుకోవలెను. సేంద్రియ ఎరువుతో జీవన ఎరువు కలిపిన వెంటనే పంటకు వాడుకోవలెను.జీవన ఎరువులను వాడేప్పుడు లేదా మొదటి సారిగా వినియోగించేటపుడు సంబంధిత శాస్త్రవేత్తలను గాని/వ్యవసాయ అధికారులను గాని సంప్రదించి వారి సలహా మేరకు వాడుకోవడం మంచిది. జీవన ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగములు వాతావరణ కాలుష్యంను అరికట్టవచ్చు. వాతావరణంలోను, నేలలోని, మొక్కలు తమంత తాము ఉపయోగించుకోలేని పోషకాలను వాటికి అందుబాటులోకి తెచ్చును.హార్మోన్లు, విటమిన్లు మొక్కకు లభ్యమై పెరుగుదల వేగంగాను మరియు ఆరోగ్యకరంగా ఉండును.నేల నుండి సంక్రమించే తెగుళ్ళను కొంతమేర అరికట్టవచ్చును.నేల భౌతిక లక్షణాలు బాగుపడును మరియు భూసారం అభివృద్ధి చెందును, రైతులకు రసాయన ఎరువుల ఖర్చు తగ్గి లాభాల నిష్పత్తి అధికమగును.రసాయన ఎరువుల దిగుమతికయ్యే విదేశీ మారక ద్రవ్యం ఆదా అగును.సాధారణ దిగుబడులు 10-20 శాతం వరకు పెరుగును. దీనితో పాటు 20-25 శాతం రసాయన ఎరువుల. వాడకాన్ని తగ్గించుకోవచ్చును. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డా. శిల్పకళా, డా. మహేష్ బాబు, డా. సురేష్ కుమార్ రెడ్డి, గోపవరం మండల వ్యవసాయ అధికారి శ్రీ. విజయరావు మరియు రాచయపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి దుకాణం ముందు జిఎస్టీ వివరాల పట్టిక తప్పక ఉండాలి


**ద్వామా అదనపు సంచాలకులు రామలింగేశ్వర రెడ్డి**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జీఎస్టీ తగ్గింపుతో ప్రతి నిరుపేద కుటుంబానికి 6వేల నుండి 15వేల వరకు ఆదాయం ఉంటుందని ఆ తగ్గింపు వివరాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా దుకాణం ముందు బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అదనపు పథక సంచాలకులు రామలింగేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగిన జిఎస్టి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి కనీసం 6వేల రూపాయల 15వేల రూపాయల వరకు ఆదా కలుగుతుందని, ప్రతి దుకాణం ఎదుట తగ్గించిన జిఎస్టి బోర్డు ప్రచురించాలని, అలాగే గతంలో ఉన్న జీఎస్టీకి ఇపుడు కొత్తగా అమలుకు వచ్చిన జీఎస్టీ కి ఉన్న తేడాను అందరికీ వివరించాలని,ఇందుకు ప్రతి దుకాణదారులతో పాటు ప్రజలు కూడా జిఎస్టి తగ్గింపు వల్ల తాము పొందుతున్న ఆదా ను తెలుసుకోవాలని అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ చంద్ర నాయక్, మైదుకూరు మండల అడ్మినిస్ట్రేషన్ అధికారి నాగేంద్ర బాబు, మునిసిపల్ మేనేజర్ నాగార్జున రెడ్డి, స్వర్ణాంధ్ర విజన్ 2047 యాంగ్ ప్రొఫెషనల్ వినోద్ కుమార్, పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# లింగాల రైతు సేవా కేంద్రంలోరైతులకు ఎరువులు పంపిణీ చేసిన జేడీ చంద్ర నాయక్

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల రైతు సేవా కేంద్రాన్ని వ్యవసాయ శాఖ జేడీ చంద్ర నాయక్ సందర్శించి గ్రామ రైతులతో ముచ్చటించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న సేవల గురించి ఆరా తీస్తూ శెనగ పంట సాగు చేసే రైతులకు డి ఏ పీ ఎరువును పంపిణీ చేశారు.అలాగే శెనగ పంట సాగు చేసే రైతులకు రానున్న రెండు రోజులలో విత్తన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని, అయన అన్నారు.నమోదు చేసుకునే రైతులు డబ్బులు ఆన్లైన్ క్విర్, కోడ్ ద్వారా స్కాన్ చేసి మాత్రమే చెల్లించాలనిఅయన తెలిపారు.శెనగ పంట ఈ నెల చివరి వరకు విత్తనం వేసుకోవచ్చని రైతులకు తెలియచేశారు. అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన ప్రతి పంట కూడా ఈ క్రాప్ బుకింగ్ చేయాలని , అలాగే బీడు భూములు కూడా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ల్యాండ్ పార్సిల్ కూడా బుక్ చేయాలని ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ పంట నమోదు ఆధారంగానే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ పంట రుణాలు, మద్దతు ధర వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ , రైతు సేవా కేంద్ర సిబ్బంది రాణి,గ్రామా రైతులు పాల్గొన్నారు.



## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎన్జీవీఎఫ్ నాయకులు



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా డా.ఎన్. ఏ. శ్రీనివాసులు గారు బాధ్యత లు స్వీకరించిన తరుణంలో వారికి జిల్లా చైర్మన్ నంద్యాల రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో ఆం.ప్ర నాన్ గ్రాడ్యుయేట్ వెటరీనేరియన్స్ ఫెడరేషన్ ఉమ్మడి వైస్సార్ కడప జిల్లా పక్షాన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా ఎన్. ఏ. శ్రీనివాసులు గారు మాట్లాడుతూ జిల్లాలో ని పశు సంవర్ధక శాఖ ఉద్యోగులకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటానని తెలిపారు జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ చాంద్ బాషా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆం.ప్ర జే వి ఓ వి ఎల్ అసోసియేషన్, సదాశివయ్య వో జిల్లా సెక్రటరీ , విద్యాసాగర్ ట్రెజరర్, బాబు నాయక్ వైస్ ప్రెసిడెంట్,లావణ్య జాయింట్ సెక్రెటరీ ,శివ లక్ష్మమ్మ ఈసీ మెంబర్,వరదయ్య ఆ ప్ర లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్ టి వెంకటసుబ్బయ్య స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్,వి వెంకటసుబ్బయ్య జిల్లా అధ్యక్షుడు, ఖాదర్ బాబు సెక్రటరీ,సాల్మన్ రాజ్ ట్రెజరర్, సునీల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్, బి మని వైస్ ప్రెసిడెంట్ ,మోహన్ సాయి వైస్ ప్రెసిడెంట్ , రమేష్ జాయింట్ సెక్రెటరీ. ఆంప్ర వెటర్నరీ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుజైపాల్ ,వీర కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ ,శ్యామ్ రాజు జాయింట్ సెక్రెటరీ, సుజాత వైస్ ప్రెసిడెంట్ శివ నందు వైస్ ప్రెసిడెంట్, హిమబిందు జాయింట్ సెక్రెటరీ , మహబూబ్ వలి వెటర్నరి అసిస్టెంట్ అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జె గణపతి రెడ్డి. ఆరిఫ్. అసోసియేషన్ ప్రెసిడెంట్ పి ఉమామహేశ్వరరావు సెక్రటరీ బి మోహన్ నాయక్. ట్రెజరర్ సి సతీష్. వైస్ ప్రెసిడెంట్ వై ఇమాన్యుల్. వైస్ ప్రెసిడెంట్ ఏ హిమజ.జాయింట్ సెక్రెటరీ ఎం శివయ్య.జాయింట్ సెక్రెటరీ ఎస్ యాసిన్. ఈసీ మెంబర్ తదితరులు హాజరయ్యారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణరెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వర్యంలో రెండవ రోజు జరుగుతున్న ప్రత్యేక శిబిరం కార్యక్రమం ఇందిరమ్మ కాలనీలోని పలు ప్రదేశాల్లో మొక్కల నాటడం జరిగిందని ప్రిన్సిపల్ పి. నారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లా డుతూ "పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం ద్వారా సమాజానికి ఆక్సిజన్ అందిం చగలమని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది గురువిరెడ్డి, రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఇందిరమ్మ కాలనీ వెల్ఫేర్ ఆఫీసర్ డీ.ఆర్. వెంకటేశ్వర్ల పర్యవేక్షణలో వాలంటీర్లు మొక్కలు నాటారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో గుంతలు తవ్వి, తరువాత అధ్యాపకులు మరియు మహిళా వాలంటీర్లు మొక్కలు నాటి నీరు పోశారు. మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, అంతాక్షరి, పాటల పోటీలు, పొడుపు కథలు, సామెతలు, కవితల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలుగు భాష ఉద్యమ నాయకుడు వీరాస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కలు వేలు వేలుగా నాటాలి అనే పాటలతోపాటు మొక్కల ప్రాముఖ్యతను అశోకుడి కాలం నుండి నేటి వరకు వివరించారు. అదనంగా మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ గురివి రెడ్డి, ఉపాధ్యాయులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, మహిళా ఉపా ధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఆరోగ్య శ్రీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**– రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు వెంటనే పున ప్రారంభించాలి – పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వం .. – సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయని పెండింగ్లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేసి ఎన్టీఆర్ వైద్య సేవలను వెంటనే పున ప్రారంభించాలని పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే తీరును కూటమి ప్రభుత్వం మార్చుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్యలు డిమాండ్ చేశారు.మంగళవారం కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి విగ్రహానికి చంద్రబాబు ప్రభుత్వ తీరు నిరసిస్తూ వినతి పత్రం సమర్పించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించే ఆరోగ్య శ్రీ పథకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు ఏడాది నుంచి ఆరోగ్యశ్రీ ఎన్టీఆర్ వైద్య సేవలకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పథకం కింద వైద్య సేవలను ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ హాస్పిటల్లో గత వారం నుండి రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలు నిలిపివేశారని వారన్నారు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు ఇప్పటికే వైద్య ఖర్చుల ధరలు భారీగా పెరిగాయని ప్రభుత్వం పాత ధరలే ఇస్తుందని నెలవారి బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని దీంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ స్పెషలిస్ట్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించిందని ప్రతినెలా 380 కోట్లు బిల్లులు అవుతున్న గత సంవత్సరం నుండి బకాయిలు పేరుకుపోయాయని బకాయిలు చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని 2005 నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం అమలు అవుతుందని ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ పరిధిలోని హాస్పిటల్స్ ల ద్వారా 2446 వైద్య సేవలు అందుతున్నాయని చేసిన వైద్యానికి ప్రభుత్వం నుంచి డబ్బులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక హాస్పిటల్స్ లో ఆరోగ్య శ్రీ వైద్య సేవల నుంచి తప్పుకున్నాయని వారన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐదు లక్షలు ఉన్న వైద్య సేవలు ఖర్చు పరిమితి ఉండేదని తదనంతరం 25 లక్షలు పెంచారని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 25 లక్షల కొనసాగిస్తూ ఇందులో2.50 లక్షల వరకు ఇన్సూరెన్స్ కంపెనీలు కవర్ చేస్తూ ఉండగా 25 లక్షల వరకు ఆరోగ్య ట్రస్ట్ ద్వారా ప్రభుత్వం ఇస్తుందని



ప్రకటించింది రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్లకు ప్రభుత్వం సుమారు 2700 కోట్లు బకాయిలు ఉన్నట్లు సమాచారం? ఇప్పటికే ఒక కడప రిమ్స్ మినహా జిల్లాలో బద్వేలు పోరుమామిళ్ల ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యుల కొరతతో కడప జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు లేక జిల్లాలో ఎక్కువ సంఖ్య పేదలు రైతులు కార్మికులు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం నిలిపివేతతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు దారితీస్తున్నాయని ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల నందు సిబ్బంది కొరత తీర్చి సౌకర్యాలు లేని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించి వైద్య పరికరాల కొరత పడకల కొరత తీర్చి ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టి వెంటనే పెండింగ్లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని వారన్నారు .అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీలకు 500 కోట్లు ఖర్చు అవుతుందని ఒక పక్క కూటమి ప్రభుత్వం చెప్తుంటే అందుకు 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని 40 శాతం కోటా ప్రభుత్వం ఖర్చు పెట్టలేదా అని వారు ప్రశ్నించారు అమరావతి మీద ఉన్న శ్రద్ధ మెడికల్ కళాశాలపై లేకపోవడం వెనుకబడిన వర్గాలకు వైద్య విద్యను దూరం చేయడమే అని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,బి అనిల్ ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, బాబు, చంద్రపాల్, నారాయణ, శివరాం, పార్టీ నాయకులు చెన్నయ్య, సాంసంన్, రమణయ్య, రమణ, భాష, జాన్, దైవ దినం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు కార్మికులను సంస్థలో విలీనం రెగ్యులరైజేషన్ కోసం నేడుజరిగే సమ్మెను జయప్రదం చేయండి

**– ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రా గుల్ కమిటీ పిలుపు.... – కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణకై కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడుదాం. – కడప జిల్లా స్ట్రగుల్ కమిటీ కన్వీనర్ కే శ్రీనివాసులు,**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** విద్యుత్తు కార్మికులను సంస్థలో విలీనం ...రెగ్యులరైజేషన్ కోసం నేడుజరిగే సమ్మెను జయప్రదం చేయాలనిఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రా గుల్ కమిటీ పిలుపు మేరకు కడప జిల్లా స్ట్రగుల్ కమిటీ కన్వీనర్ కే శ్రీనివాసులు, జిల్లా నాయకులు ప్రసాద్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసేవరకు , వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్.2 కార్మికులకు న్యాయం చేసేవరకు ,పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలని, కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయాలని,నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు 192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చని, అరియర్స్ చెల్లించవచ్చని, పీసిరేట్ వర్కర్లైన, ఎస్ పి ఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్ లకు, పిసీఎలకు, ఎటిఎం, లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం చెల్లించవచ్చని , అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ 4డిఏ లు విడుదల చేయకపోవడం అన్యాయమని, విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని లేని ఎడల సమ్మెకు సైతం సిద్ధంగా ఉన్నామని , దానికి పూర్తిగా యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలిపారు, కార్మిక వర్గ శ్రేయస్సు, సమస్యల పరిష్కారమయ్యే వరకు,



ప్రైవేటీకరణ విధానాలనుండి సంస్థను రక్షించుకోవాలని , విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే బిల్లుకు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక ఉద్యోగులకు అందరికీ సంఘీభావం తెలిపారు. కడప జిల్లాలోని మేధావులు ప్రజలు రైతులు వివిధ ప్రజాసంఘాలు అందరూ ఈ సమ్మెకు మద్దతు తెలిపి విద్యుత్ ఉద్యోగుల కార్మికులకు అండగా నిలబడాలని ,సమ్మె జయప్రదం వారు కోరారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, కార్మికులు తిరుపాల్ , శంకర్ రెడ్డి, సుధాకర్ , పోల్ రెడ్డి, జాన్సన్, జి తిరుపాల్ , %బవవబ% డిస్కం నాయకులు నాగరాజ్, డివిజన్ నాయకులు సుబ్బారావు, గోపాల్ , శ్రీనివాసులు,పవర్ జేఏసీ నాయకులు జయరామిరెడ్డి, మల్లికార్జున, రమేష్ , సుధా మోహన్, పివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శ

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఇటీవల కారు ప్రమాదంలో గాయపడ్డ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. రెండు రోజుల క్రితం వ్యక్తిగత కార్యక్రమాల్లో భాగంగా కడప నుండి పులివెందులకు తిరుగు ప్రయాణంలో గొందిపల్లి వద్ద హాల్ గంగాధర్ రెడ్డి కారు అదుపుతప్పి ప్రమాదానికి గురికాగా కారులో ప్రయాణిస్తున్నటువంటి గంగాధర్ రెడ్డి సోదరుడు గంగిరెడ్డి తదితరులు గాయపడగా హుటాహుటిన పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి రెండు రోజుల అనంతరం డిశ్చార్జ్ చేశారు. ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అదే రోజు గంగాధర్ రెడ్డిని ఫోన్ ద్వారా పరామర్శించి మెరుగైన చికిత్స అందించవలసిందిగా ఆసుపత్రి యాజమాన్యానికి తెలియజేయగా, మంగళవారం నియోజవర్గ పర్యటనలో భాగంగా గంగాధర్ రెడ్డి స్వగృహానికి అవినాష్ రెడ్డిని చేరుకొని ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి ఆధర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణలో ఓటు హక్కు పై ఓటరు గా నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియలో నేటి యువత చురకైన పాత్ర పోషించాలని శ్రీ యోగి వేమన యూనివర్సిటీ అనుబంధ సంస్థ అయిన శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏడవ రోజు బ్రహ్మం గారిమఠం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) యూనిట్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ లు మాధవ రెడ్డి, ఎస్.కె వల్లి ల వారి పర్యవేక్షణలో ఎన్ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్, కళాశాల అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు కళాశాల నుంచి ప్లకార్డులు పట్టుకొని స్లొగన్స్ పలుకుతూ ర్యాలీగా బయలుదేరి ఐదు రోడ్ల కూడలి నందు మానవహారం చేపట్టారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నందు ఓటు హక్కు కల్పించిన ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరుగా నమోదు ప్రక్రియలో యువత చురకైన పాత్ర పోషించే విధంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కామర్స్ లెక్చరర్ జగన్, మ్యాథ్స్ లెక్చరర్ శారద, బాటని లెక్చరర్ బాల సుబ్బయ్య, కెమిస్ట్రీ లెక్చరర్ హరిబాబు, మాధవి కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లె పంచాయతీ రైతులకు ఈ క్రాఫ్ సేవలో నిర్లక్ష్యం

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సేవ కేంద్రాల్లో ఈ క్రాప్ నమోదు చేసి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, రావులపల్లె పంచాయతీ రైతులకు ఈ సేవను అందించడంలో హార్టికల్చర్ అధికారి నిర్లక్ష్యం చాటుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అక్టోబర్ 8 లోపు ఈ క్రాఫ్ పూర్తి చేసుకోవాల్సిఉంది. రాష్ట్ర ప్రభుత్వం చివరి తేదీని అక్టోబర్ 25 వరకు పొడిగించినప్పటికీ, హార్టికల్చర్ అధికారి మాత్రం ఈ క్రాఫ్ చేయకుండా రైతుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి దృష్టికి రావులపల్లె పంచాయతీ ప్రజలు తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి మైదుకూరులోని హెచ్ ఓ అధికారిని ఫోన్లో సంప్రదించగా ఆయన స్వయంగా నేనే వచ్చి సమస్య ఉంటే పరిష్కరిస్తానని హామీ భరోసా ఇచ్చారన్నారు. చెప్పి 20 రోజులు అవుతున్న కూడా హెచ్ ఓ గారు సచివాలయం దగ్గరికి రాలేదు వారి సమస్యలు తీర్చలేదు. సదరు విషయాన్ని ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి పంచాయతీ ప్రజలకు తెలిపారు. రైతులు జిల్లా డిహెచ్ఓ, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సదరు హార్టికల్చర్ అధికారి పై కఠిన చర్యలు తీసుకుని నూతన హార్టికల్చర్ అధికారిని నియమించాలనీ డిమాండ్ చేశారు. ఈ విషయమై హార్టికల్చర్ అధికారిని వివరణ కోరగా ఈ క్రాఫ్ మొదలు పెట్టానని రావులపల్లె పంచాయతీ రైతులకు గడువులోపు ఈ క్రాఫ్ చేస్తామన్నారు.

## మా ఆలయ అర్చకునిగా శ్రీనివాసులను కొనసాగించాలి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం గంజికుంట పంచాయతీ, ఉచ్చులవరం గ్రామంలో వెలసిన కోదండ రామాలయం నందు అర్చకునిగా పనిచేస్తున్న జంగమ కులస్తుడైన(శ్రీనివాసులు) శీనయ్యకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచ్చులవరం గ్రామం ఏర్పడి సుమారు 100 సంవత్సరాలయిందని. అప్పటినుండి కోదండ రామాలయం నందు అర్చక వృత్తిలో శీనయ్య అబ్బలంకా నాగయ్య, శీనయ్య తండ్రి బాలయ్య, తర్వాత శీనయ్య స్వామి వారికి పూజలు కైంకర్యంలు నిర్వహిస్తూ ఉండే వారని. సుమారు ఏడాది క్రితం గ్రామంలో కొందరు స్వార్ధపరులు శీనయ్యను విధుల నుండి తొలగించారని కానీ గ్రామస్తులంతా ఏకతాటిపై నిలబడి శీనయ్యే మాకు అర్చకునిగా కావాలని పలువురు అధికారులను, ఎండోమెంట్ అధికారులను కోరినారు. శీనయ్య మా కోదండ రామాలయానికి అర్చకునిగా కావాలని గ్రామస్తులంతా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నుంచి లెటర్ కూడా తీసుకొని ఎండోమెంట్ అధికారులకు అందించారు. కానీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ పట్టించుకోకుండా వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకొని శీనయ్య మా కోదండరామ ఆలయానికి అర్చకునిగా నియమించాలని ఉత్సలవరం గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులకు మంచి విద్యను అందించాలి

### ఎంఈఓ శివప్రసాద్, ఎంఈఓ 2 రామాంజనేయరెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విలువలతో కూడిన మంచి విద్యను అందించాలని ఎంఈఓ లు శివప్రసాద్, రామాంజనేయరెడ్డి లు అన్నారు. మంగళవారం తాజాగా డీఎస్సీలో నూతనంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన నూతన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యాశాఖకు సంబంధించిన పనులను ఆఫ్లైన్ విధానాలతో పాటు ఆన్లైన్ విధానాలను కూడా నేర్చుకోవాల్సి ఉంటుందని తద్వారా విద్యార్థులకు మంచి విద్యను అందించిన వారవుతారని వారు అన్నారు. నిరంతరం విద్యార్థులకు ఎప్పటికప్పుడు కొత్త వాటినే నేర్పిస్తూ విద్యార్థుల వారి సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. మండల వ్యాప్తంగా ఏడు మంది ఉపాధ్యాయులు రాగ అందులో ఇద్దరు ఉపాధ్యాయులుఅంతర్ జిల్లా బదిలీల ద్వారా మిగిలిన 5 మంది ఉపాధ్యాయులు తాజా డీఎస్సీ ద్వారా వచ్చారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ఇద్దరు పీడీలు ఒక ఆంగ్ల ఉపాధ్యాయులు చిలమకూరు జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలకు ఒక ఆంగ్ల ఉపాధ్యాయులు ఒక తెలుగు ఉపాధ్యాయులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్టేషన్ కు ఒక ఎస్టీజి ఉర్దూ ఉపాధ్యాయులు భాధ్యతలు స్వీకరించారని తెలిపారు. నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వంతు తప్పకుండా కృషి చేస్తామని విద్యార్థులను చదువులోనే కాకుండా క్రీడల పట్ల కూడా మంచి ఆసక్తి కలిగేలా ప్రేరేపించి ఉన్నతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## టపాసుల లైసెన్స్ దరఖాస్తు గడువు పొడిగింపు

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ పరిధిలో దీపావళి పండగ సందర్భంగా టపాసుల విక్రయించేందుకు దుకాణాల లైసెన్స్ దరఖాస్తు గడువును ఈనెల 15వ తేదీ సాయంకాలం ఐదు గంటల వరకు పొడిగించడం జరిగిందని కడప నగరపాలక సంస్థ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర శాఖల అనుమతులు తీసుకొని నగరపాలక సంస్థలో పదివేల రూపాయలు చలానా కట్టిన వారికి అదే రోజు సాయంకాలం లక్కీ డిప్పు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## విద్యార్థి పై దాడి చేసిన కరస్పాండెంట్ బసిరెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి

### ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్‌లు డిమాండ్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని ఊటుకూరు సమీపంలోని భగత్ సింగ్ నగర్ లో ఉన్న గన్నెపాటి బస్సు రెడ్డి వికాస్ నవోదయ కోచింగ్ సెంటర్లో సుగాలి బిడికి తండా కు చెందిన ఐదవ తరగతి చదువుతున్న మూడే విక్షిత్ నాయక్ పై ఆదివారం ఉదయం విచక్షణారహితంగా దాడి చేసి పిరుదులపై వాతలు పడేలాగా కొట్టి నన్న బూతులు తిడుతూ భౌతిక దాడికి పాల్పడిన కరస్పాండెంట్ బస్సి రెడ్డి ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ గతంలో ఈ విద్యా సంస్థలో అనేక ఘటనలు చోటు 2010లో ఇదే కరస్పాండెంట్ చెన్నూరు కు చెందిన ఉపాధ్యాయురాలకు శాలరీ ఇవ్వకుండా సాయంత్రం ఏడు గంటలకు రమ్మని మానసిక క్షోభకు గురి చేసిన నీచ చరిత్ర కలిగిన కరస్పాండెంట్ బసిరెడ్డి అన్నారు. ఫీజుల రూపంలో అనేకరాచకాలకు పాల్పడుతున్నారన్నారు విద్యార్థిపై ఆదివారం రోజు దాడి చేస్తే తిరిగే ఇంటికి సమాచారం కూడా ఇవ్వకుండా ఈరోజు తల్లిదండ్రులు విద్యార్థులు చూడడానికి వెళితే అప్పుడు ఆ విద్యార్థి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పారని తెలిపారు. ఆలస్యంగా వచ్చిన ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం పట్టణ, మండల కార్యవర్గ సమావేశం




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం పట్టణ, మండల కార్యవర్గ సమావేశ కార్యక్రమాన్ని మంగళవారం గాడ్ మినిస్ట్రీస్ చర్చ్ బద్వేల్ నందు ఏఐపీఎఫ్ కడప జిల్లా కోఆర్డినేటర్ సామ్యూల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ రె.డాక్టర్. జీవన్ కుమార్ గారు మరియు ఏఐపీఎఫ్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ డాక్టర్ వైయస్ థామస్ రెడ్డి విచ్చేశారు, కడప జిల్లా ఏఐపిఎఫ్ అధ్యక్షులు హాజరయ్యారు, మరియు గోపవరం అట్లూరు పోరుమామిళ్ల బద్వేల్ కలసపాడు కాశీనాయన బికోడూరు మండలాల కమిటీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ గౌరవ వేతన విషయంలో దాదాపు 8400 గౌరవ వేతనం అందజేసేలా ఏర్పాటు చేశారు. క్రైస్తవ పాస్టర్లకు దిశ నిర్దేశం తెలియజేస్తూ డాక్టర్ జీవన్ కుమార్ కూడా అవగాహన కలిగించారు, నియోజకవర్గం లోనూ ప్రతి మండలంలోనూ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసి వారికి ఆర్డర్స్, ఐడెంటిటీ కార్డులు జారీ చేయడం జరిగింది. ప్రతి మండలము నుండి అధ్యక్షులు రె. జి. విజయ్ కుమార్, రె. మస్తాన్ వలి, రె.కె. మాథ్యూస్, రె. వందనం, రె.జీవన్ కుమార్, రె.రాజారత్నం, ప్రభుదాస్ మరియు ఫాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఉచిత శిక్షణకు ఎంపిక

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సివిల్స్ ఉచిత శిక్షణకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. ప్రముఖ ఏస్ ఇంజనీరింగ్ సంస్థ సహకారంతో, పోటి పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో గతనెల సివిల్స్ పై కోణం ఫౌండేషన్ ప్రవేశ పరీక్షను, ఏస్ సంస్థ గేట్ ప్రవేశ పరిక్షలు నిర్వహించారు. సివిల్స్ కు తొమ్మిది మంది, గేట్ ఉచిత శిక్షణకు 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు, ఫెలోషిప్ అందించనున్నట్లు చెప్పారు. అలాగే గేట్ పరిక్షకు ఉచిత శిక్షణ, స్టడి మెటీరియల్ పంపిణీ చేస్తారన్నారు. వీరితో మరికొంత మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ ఉచిత శిక్షణ అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడి చదివి పరిక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పరిక్షలకు సన్నద్ధమయ్యే విధ్యార్థులకు ప్రత్యేక గది, ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ వెల్లడించారు.

## పకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన

### ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండలంలోని చౌదర వారిపల్లి క్లస్టర్ లో సోమవారం ప్రకృతి వ్యవసాయ పొలాలను ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి సందర్శించటం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుతడి ఎడబ్లుడి విధానాన్ని పరిశీలించి రైతులు అవలంబిస్తున్న విధానాన్ని వారితో మాట్లాడి దానివల్ల కలిగే ఉపయోగాలను రైతులకి క్లుప్తంగా వివరించడం జరిగినది మొదటిగా రైతులకు ఆరుతడి పంటలు వరిలో ఈ పద్ధతి పాటించడం వల్ల నీరు ఆదావడం వరిలో పిలకల శాతం పెరుగుతాయని అలాగే చీడ పీడ నివారణ శ్రమ అధిక దిగుబడి సాధించవచని తెలియజేయడం జరిగింది రైతులు కూడా ఈ విధానంపై వారి అభిప్రాయాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం టి వీరనారాయణ డిఎంఎంటి శ్రీనివాసులు యూనిట్ ఇంచార్జ్ గోపాలమ్మ డిజిటల్ వెంకటరమణారెడ్డి ఐ సి ఆర్ పి లు రైతులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు

### ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్





కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, బేటి బచావో, బేటీ పడావో వంటి పథకాల ద్వారా యువతులను ప్రోత్సహిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కాలేజీలో ఎల్‌ఐసి శ్రామిక మహిళా విభాగం, మహిళా సాధికార విభాగం నిర్వహించిన వక్తృత్వ పోటీలను ఆయన ప్రారంభించారు. యువతులు చదువు, నైపుణ్యాలు, ఆరోగ్యంపై దృష్టి పెట్టి, శ్రమతో ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. డా.సులోచన, డా.వై. సావిత్రి మాట్లాడుతూ, ఒక మహిళ ఎదిగితే ఒక తరం ఎదుగుతుందని అన్నారు. ఎల్‌ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, మహిళా కన్వీనర్ వసుప్రద తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ఎఐఐఇఎ ప్లాటినం జూబ్లీలో భాగం కాగా, విజేతలకు ఈ నెల 18న కడపలో జరిగే శ్రామిక మహిళా సదస్సులో బహుమతులు అందజేస్తారు."చదువుకున్న యువతుల ముందున్న అవకాశాలు సవాళ్లు" అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో సయ్యద్ తహసీన్, ఖుషి మహమ్మద్, సాలిక మొదటి మూడు స్థానాలు సాధించగా, సమీనా, మహేశ్వరీ, భాగ్యలక్ష్మి కన్సోలేషన్ బహుమతులు పొందారు. అధ్యాపకులు కల్పన, అనిత, షాహిన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## వైవియూ నూతన వైస్ ఛాన్సెలర్‌ను కలిసిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగి వేమన యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సెలర్ ఆచార్య బెల్లంకొండ రాజ శేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు. అకాడమిక్ పరంగా మీకు యూనివర్సిటీ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వైస్ ఛాన్సెలర్ తెలిపారు. అలానే, సింగల్ మేజర్ తీసేయమని, ఎంసెట్ క్వాలిఫైయింగ్ మార్క్స్ తగ్గించమని మా యాజమాన్యం తరపున ప్రభుత్వానికి తెలియ చేయమని కోరగా అనుకూలంగా స్పందించారని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రమణ , సెక్రటరీ శ్రీనివాసులు, సుబ్బా రెడ్డి, మేధా నరసింహులు, జయ ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, సంజీవ రెడ్డి, రాఘవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు రెడ్డి, చంద్ర, నారాయణ వర్మ, నాగేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి, రవీంద్ర, రవిశేఖర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, చలమరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## పులివెందుల ఆర్టీసీ డిఎంగా ప్రేమ్ కుమార్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల ఆర్టీసీ డిపో నూతన డిఎంగా ఏ ప్రేమ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించగా పలువురు ఆర్టీసీ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎంగా బాధ్యతలు స్వీకరించిన టువంటి ప్రేమ్ కుమార్ గతంలో పులివెందుల డిపో పరిధిలో ఎంఎఫ్‌గా విధులు నిర్వహించి అదే స్థానంలో కుప్పం డిపోకు బదిలీ కాగా నేడు ప్రభుత్వ నిర్వహించినటువంటి బదిలీల్లో భాగంగా పులివెందుల డిపో మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేయగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో సిబ్బందితో పరిచయంతో ఇక్కడ పరిస్థితులపై పూర్తి అవగాహనతో అందరి సహాయ సహకారాలతో కార్మికుల సంక్షేమం కోసం మరియు డిపో అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎన్ రావు సీనియర్ అసిస్టెంట్, ఇబ్బంది షరీఫ్, ఎంఎం రెడ్డి, జేవి రమణ, పిపి రెడ్డి, కేశవరెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు పై గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పించాలి



కాశినాయన, మేజర్‌న్యూస్ : దేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సేవింగ్ నెలరోజుల కార్యక్రమాన్ని డ్వాక్రా మహిళలందరూ కలసి జయప్రదం చేయాలని ఎ.పి.ఎం.తెలిపారు. మండల కార్యాలయంలో ఆయన అనిమేటర్లతోమాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న డ్వాక్రా గ్రూప్ సభ్యులందరూ ఇంటింటికి వెళ్లి డ్రగ్ ఎలిమినేషన్ మీద, వస్తువుల మీద పడిన జీఎస్టీని తగ్గించడం గురించి, రక్షణ గురించి, ఆర్థిక స్వాలంబన గురించి, లింగ వివక్షత గురించి, ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి అని సంకల్పముతో గతంలో మహిళలు సొంతంగా యంత్ర పరికరాలతో వ్యాపారాలు చేసుకునేందుకు కొన్ని లక్షల రూపాయలను విడుదల చేశారని, పొదుపు సంఘాలు సక్రమంగా ఉన్నట్లయితే , "ముద్ర యోజన పథకం "కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల వరకు లోన్ చేసుకునేందుకు ప్రభుత్వ బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి మహిళ ఒక వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఒక్కొక్క వివో ఏ నుండి రెండు కొత్త గ్రూపులను తయారు చేయాలన్నారు.తద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు అనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ కింద రైతులకు వెంటనే బుడ్డ శనగలు పంపిణీ చేయాలి

### వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు పివి శశికాంత్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: రైతులకు సబ్సిడీ బుడ్డ సెనగ పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు పివి శశికాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రబీ సీజన్ మొదలై రైతులు తమ వ్యవసాయ పొలాల్లో ఎరువులు విత్తడం జరిగినదని,కానీ ఈ తరుణంలో వ్యవసాయ అధికారులు రైతులకు ఇవ్వవలసిన సబ్సిడీ బుడ్డ శనిగలు ఇంతవరకు ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో విత్తనాలు పంపిణీ చేసి రైతులకు అండగా ఉండేది అని ఆయన అన్నారు.వైసిపి ప్రభుత్వంలో 40 శాతం రాయితీతో సబ్సిడీ విత్తనాలు ఇచ్చేవారు కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 40 శాతం రాయితీని 25 శాతానికి తగ్గించినప్పటికీ విత్తనాల సరఫరా చేయకపోవడం ప్రభుత్వ విఫలమన్నారు. బహిరంగ మార్కెట్లో ఒక క్వింటాలు ధర రూ.6000లు ఉన్నాయని కానీ ప్రభుత్వం ఇచ్చే ధర 5850 అంటే కేవలం ఒక కేజీకి 150 రూపాయలు మాత్రమే ఇస్తుందన్నారు. అయినప్పటికీ అందుబాటులో విత్తనాలు లేకపోవడంవలన ప్రైవేటు వ్యాపారస్తులను ప్రోత్స హిస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. యూరియాను కూడా రైతులకు సకాలంలో ప్రభుత్వము అందించలేక పోయిందన్నారు. ప్రస్తుతం బుడ్డ శనగా పంపిణీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వెంటనేసంబంధిత అధికారులు రాయితీ కింద విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



పులివెందుల మేజర్‌న్యూస్ : సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' పై అవగాహన కార్యక్రమంలో పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతారెడ్డి పాల్గొన్నారు. మంగళవారం మన పులివెందులలో 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఇది కేవలం పన్ను తగ్గింపు కాదు, మన ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపే ఒక గొప్ప సంకల్పమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా సామాన్యుడికి లబ్ధి చేకూర్చేలా, పన్నుల వ్యవస్థను సరళీకృతం చేసి, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూ, ఈ జీఎస్టీ సంస్కరణలకు మార్గదర్శనం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు – ప్రధానమంత్రి దార్శనికతను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తూ, ఈ 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' ప్రయోజనాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చేరేలా చారిత్రాత్మక కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కృషి వల్లే, నేడు నిత్యావసరాలు, గృహోపకరణాలపై పన్నులు తగ్గి, మనందరికీ పెద్ద మొత్తంలో డబ్బు ఆదా అవుతోంది. ఈ 'సూపర్ సేవింగ్స్' నేరుగా మన కుటుంబాల ఆర్థిక భద్రతను పెంచుతుందన్నారు. మన పులివెందుల నియోజకవర్గంలో కూడా ఈ జీఎస్టీ ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవ చేసేందుకు, యువతకు, వ్యాపారస్తులకు దీనిపై అవగాహన కల్పించేందుకులి మన పులివెందుల టీడీపీ ఇంచార్జ్, బీటెక్ రవి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన చొరవతో, ఈ సంస్కరణల ఫలాలు ప్రతి ఒక్కరూ అనుభవించే అవకాశం దక్కుతుంది. ఈ 'సూపర్ సేవింగ్స్'ను స్వాగతిస్తూ, మనకు ఇంత గొప్ప లబ్ధి చేకూర్చిన ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి, మరియు మన ఇంచార్జ్ బీటెక్ రవికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీకి రక్తదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం లెక్కలవారి పల్లె గ్రామానికి చెందిన పద్మశ్రీ అనే మహిళ కాన్పు కొరకు ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు చేరగా అక్కడి వైద్యులు ఆమెకు రక్త శాతం తక్కు వగా ఉండగా ఆమెకు బి పాజిటివ్ రక్తం అవసర మని సూచించగా వారి బంధువులు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా ఆయన స్వయంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు పుల్లగూర విష్ణువర్ధన్ పాల్గొన్నారు.


## నేడు మండల సర్వసభ్య సమావేశం

ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరగనుంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని దివిజా సంపతి ప్రకటన ద్వారా తెలిపారు.సమావేశంలో వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణం, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం, ఇంజనీరింగ్, విద్యుత్, ఆర్థిక, సంక్షేమ తదితర శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరగనుంది. ఈ సమావేశమునకు మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరుకావాలన్నారు. అలాగే మండలంలోని అందరూ ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పిటిసి, కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

## ఏటూరు కృషితో కొన్నేపల్లి - బలిజ పల్లె మధ్య రోడ్డు ఫార్మేషన్

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం, కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డులో ఉన్న కొన్నేపల్లి హరిజనవాడ నుండి పెద్ద ముసలి రెడ్డి పల్లెకు దాదాపు 40 సంవత్సరాలుగా రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి లేకపోవడంతో పంట పొలాలకు, ఇతర అవసరాల కోసం ఒక్క కాలిబాట ద్వారానే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. చాలా కొద్ది వెడల్పుతో ఉన్న ఈ మార్గం ద్వారా కేవలం స్కూటర్ వరకే రాకపోకలు జరిగేవి. పెద్ద వాహనాల రాకపోకలకు అవకాశం లేకపోవడం వల్ల గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు విన్నవించినా ప్రతిసారి నిరుత్సాహం ఎదురైంది. గత ప్రభుత్వాల్లో కూడా ఫలితమేమీ లేకపోయింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గ్రామ ప్రజలు తమ సమస్యను స్థానిక నాయకులు ఏటూరు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ప్రస్తుతానికి రోడ్డు ఫార్మేషన్ చేయడం జరిగింది. తదుపరి ఈ విషయాన్ని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సుమారు 800 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తానని అనుకున్న విధంగా త్వరగా సిమెంట్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీని వల్ల కొన్నేపల్లి నుండి పెద్ద ముసలి రెడ్డి, బలిజ పల్లెకు రాకపోకలు సులభమవుతాయని ఈ సందర్భంగా గ్రామస్తులు తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన స్థానిక నేత ఏటూరు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్ భాస్కర్ రెడ్డితో వైసిపి నాయకులు కలయిక



పులివెందుల, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో పులివెందుల వైసిపి ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి నివాసంలో మంగళవారం మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఇప్పుడు వైసిపి సీఈసీ మెంబర్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ చింత కుంట సుధీకర్ రెడ్డి బండి బాబు రెడ్డి లు వైస్ భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ముందుగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రాజకీయ విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా వైయస్ భాస్కర్ రెడ్డి వారితో మాట్లా డుతూ పార్టీ యొక్క విశేషాలు కనిగిరి నియోజకవర్గం విశేషాలు చర్చిస్తూ, ప్రతి వైసిపి నాయకుడు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ప్రజలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా ప్రతి ఇంటి వద్దకు రావాలి అంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి తప్పనిసరిగా కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుం టున్నారని కూటమి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా వ్యతిరేకత వస్తోందని రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హృదయ శ్వాస పునరుద్ధరణ పై అవగాహన



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో సిపిఆర్ (హృదయ-శ్వాస-పునరుద్ధరణ) అనగా ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం లేదా శ్వాస ఆగిపోవడం జరిగినప్పుడు అతని ప్రాణాలను రక్షించడానికి చేసే అత్యవసర పద్ధతి ని అక్కడి గ్రామ ప్రజలకు వివరించడం జరిగినది ఈసిపిఆర్ ముఖ్య ఉద్దేశం ఏమనగా మనిషి ఆగిపో యిన గుండె పనితీరును తిరిగి మొదలుపెట్టడం ఆక్సిజన్ కలిగిన రక్తాన్ని మెదడు మరియు ప్రాణాధార అవయవాలకు పంపడం వైద్య సహాయం వచ్చే వరకు బాధితుడు బ్రతికే అవకాశాలను పెంచడం.బాధితుడుని గట్టిగా ఉన్న నేలపై పడుకోబెట్టాలి. కుడి చేతితో ఒకదానిపై మరొకటి చెయ్యి పెట్టి చాతి మధ్యభాగంపై ఉంచాలి. నిమిషానికి కనీసం 100-120 సార్లు గట్టిగా నొక్కా లి. ప్రతి నొక్కుడు 5-6 సెంటీమీటర్ల లోతు వరకు ఉండాలి. ఇలా చేయడం వల్ల గుండె ఆగిపోయినబాధితులను చాలావరకు రక్షించ గల వారం అవుతామని వైద్య సహాయం అందించేవరకు ఇలా చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడగల వారమవుతామని అక్కడి గ్రామ ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ.వెంకట సుబ్బమ్మ , ఎంఎల్‌హెచ్‌పి హైమవతి, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై సుభహాన్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సమీపంలో ఉన్న కూడలిలో పులివెందుల అర్బన్ ఎస్సై సుభాన్ మం గళవారం వాహనాల తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వాహనదారుల ఆర్ సి ,లైసెన్స్ మరియు ఇన్సూరెన్సును తనిఖీ చేసి సంబంధిత పత్రాలు లేని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా అం దించడం జరిగింది. వాన దారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని అలాగే ట్రిబుల్ రైడింగ్ మొబైల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని వాహనదాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ఘనంగా ముగిసిన కాలాష్టమి వేడుకలు



కడప టౌన్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని బాసట స్వచ్ఛంద సేవా సంస్థ దత్తత గ్రామమైన శ్రీ కాలభైరవపురం (ఎమ్మెస్ కొట్టాల) లోని శ్రీ ఇష్ట కామ్యార్థ కాలభైరవ స్వామి దేవస్థానం నందు నేడు కాలాష్టమి ని పురస్కరించుకొని శ్రీధర్ శర్మ ఆధ్వ ర్యంలో స్వామికి అభిషేకము, అష్టోత్తరము, కుష్మాండ దీప సేవారాధన తదితర పూజాది కార్య క్రమాలు మంగళవారం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము విచ్చేసి న భక్తులందరికీ ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో బాసట ప్రతినిధులు మాట్లాడుతూ కాలభైరవ స్వామిని దర్శించడం వలన సకల శుభాలు కలుగుతాయని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ "69వ" బౌద్ధ దీక్షా కార్యక్రమము



దువ్వూరు, మేజర్‌న్యూస్ : బౌద్ధిసత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అక్టోబర్ 14 న1956వ సంవత్సరంలో ఆరులక్షల మందితో బౌద్ధ దీక్ష తీసుకోవడం జరి గింది. ఈ సంధర్భంగా దువ్వూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర "ది బుద్దిస్ట్ సొసైటీ. ఆఫ్ ఇండియా" వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని కుల, మత భేదం లేకుండా కార్యక్రమం నిర్వహించారు."ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా " జిల్లా అధ్యక్షులు వై. అజయ్‌బాబు మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం చూపుతూ ఇరవై సం వత్సరాలు సుదీర్ఘ అన్వేషణ చేసి జన్మతః తనకు ఉన్న హిందూ మతాన్ని బుద్ధి పూర్వకమైన ఆలోచనతో ప్రతి భారతీయుడు సమానత్వం, స్వేచ్ఛను అందరూ సమానంగా పొందాలన్న ఉద్దేశ్యంతో బౌద్ధమతం స్వీకరించడం జరిగింది. స్వేచ్ఛా, సమానత్వం కోరుకునే ప్రతి భారతీయుడు బౌద్ధాన్ని గుర్తించి,, ఆచ రించడం ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల, మండలాలనుండి, దువ్వూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు హాజ రయ్యారు. వారిలో కొంతమంది "బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ -జిలో ఇండియా' జిల్లా అధ్యక్షుని ద్వారా బౌద్ధ దీక్షని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుర్గన్న, బి. సోమన్న, యం. వెంకటన్న, యం. ఓబులేసు, డి. ఎస్. జయరాం, ఎన్. వెంకట సుబ్బయ్య ఎన్. గోపాల్ గోపాల్, ఎ. మబులేసు, ఎస్. గౌసే పీర్,సునీల్ కుమార్, వెం వెంకటేస్, పాలెం. అరవింద్ ఆజూవ్. జేషొంది. భాష్యర్ వై. చందు . కె. బాబూ సుబ్బరాయుడు జె. శ్యామే రాష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును అంధకారంలోకి అడుగుపెడుతున్నారని అలాంటి వారిని గుర్తించి వారి వివరా లను పోలీస్ శాఖకు అందించి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయా లని వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగ రంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం యాంటి డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఏ.డి డిసబి లిటీ కృష్ణ కిషోర్, కళాశాల కరస్పాండెంట్ బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కో సం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టు పక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లు గుర్తిం చినా లేదా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణ శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు.పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రాణాం తకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియచేస్తామని డిగ్రీ కళాశాల విద్యార్థి నులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎన్.సి.సి ఎ.ఎస్. ఐ మల్లయ్య, ప్రిన్సిపాల్ కె. సూర్యనారాయణ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఎస్. శ్రీవాణి, అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థినులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి


### వ్యవసాయ శాస్త్రవేత్త సునీల్ కుమార్



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండలం రబీ సీజన్లో సాగు చేస్తున్న వేరుశెనగ, మినుము, వరి వంటి వ్యవసాయ పంటలను మరియు ఉద్యాన పంటలైన మామిడి నేరేడు పంటలను వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు కడప శాస్త్రవేత్తలు సునీల్ కుమార్, ఎంటమాలజిస్ట్, మరియు మానస,ఉద్యానవన శాస్త్రవేత్త మరియు మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి, పరిశీలించినారు. సునీల్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. మినుము లేదా సెనగ విత్తనాలను టెబుకోనజోల్ ఒక కేజీ విత్తనానికి ఒక గ్రాము చొప్పున లేదా విటావాక్స్ పవర్ 1.5 గ్రాములు ఒక సజీ విత్తనానికి కలిపి 24 గంటల ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. కలుపు నివారణ కొరకు కలుపు మందులను సిఫారసు చేశారు. వేరుశెనగ పంటలో రసం పీల్చే పురుగులు, ఆకుముడుత పురుగు, మరియు కాండం కుళ్ళు తెగులును పరిశీలించడం జరిగినది. వీటి నివారణకు ఇమిడాకులోప్రిడ్ 80 గ్రాములు ఒక ఎకరాకు, కార్బన్డిజం 12%o మాన్కోజెబ్ 63%%ఙూ% 500 గ్రాములు ఒక ఎకరాకు మరియు 13 0 45 రెండు కేజీలు ఒక ఎకరాకు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. జైశ్రీరామ్ వరి రకాన్ని వేసే రైతులు నవంబర్ మొదటి వారంలో నారు పోసుకోవాలని డిసెంబర్ మొదటి వారంలో ప్రధాన పొలంలో నాటుకోవాలని తెలిపారు. ఉద్యానవన శాస్త్రవేత్త మానస రైతులకు మామిడి నేరేడు పంటలలో తీసుకోవలసిన సమగ్ర ఎరువుల యాజమాన్యమును గూర్చి వివరించి నారు. మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ జారీ చేసిన లైసెన్సు కలిగిన ఆదికృత డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రసీదులు తప్పనిసరిగా సదరు డీలర్ నుంచి తీసుకోవాలని తెలిపారు కొనుగోలు రసీదులో విత్తనానికి సంబంధించిన పంట రకము లాట్ నెంబరు, పరిమాణము చెల్లించిన రుసుము వివరాలను తనిఖీ చేసుకోవాలని పంట కాలం పూర్తయ్యేంతవరకు కొనుగోలు రసీదును భద్రపరుచుకోవాలని తెలిపారు. విత్తనాన్ని కొనుగోలు చేసిన తరువాత మొలక శాతాన్ని పరిశీలించుకోవాలని, కమలాపురం మండలం, అగ్రి ల్యాబ్ నందు రైతులకు ఉచితంగా మొలకజాతాన్ని పరీక్షిస్తారని తెలిపారు. సూక్ష్మదాతులోపం నివారణకు సేంద్రియ ఎరువులను దుక్కిలోనే సరైన మోతాదులో వేసుకోవాలని తెలిపారు. మినుము పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించుటకు జిగురు అట్టలను ఎకరానికి 20 చొప్పున వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సురేఖ మరియు రైతులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యంపై ప్రభుత్వం సిబిఐ విచారణ చేపట్టాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా మొలకలచెరువు దగ్గర కల్తీ మద్యం ఫ్యాక్టరీ తో పాటు కోట్ల రూపాయలు విలువ చేసే కల్తీ మద్యం దొరకడం అక్కడ పనిచేస్తున్న బీహార్ కూలీలు పట్టుబడడం, టిడిపి ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జనార్దన్ రావుకు టిడిపి పెద్దల అభయహస్తం ఉన్నట్లు బహిర్గతం కావడంతో తమ పేర్లు ఎక్కడ బయటికి వస్తాయి అని ముఖ్య నేతలు హడలిపోతున్నారు. జనార్దన్ రావు టిడిపి పెద్దల డైరెక్షన్లో లొంగిపోయేలా డ్రామాకు తెరదీశారు. ఆఫ్రికా నుంచి వస్తున్నప్పుడు జనార్దన్ రావు ఫోన్ పోయిందని తెలపడం, ఇవన్నీ చూస్తుంటే పలు అనుమానాలు దారి తీస్తున్నది దీనివల్ల పెద్ద నాయ కుల బండారం బయటపడుతుందని ఫోన్ కనిపించకుండా చేశారు. అందు వల్ల ఇప్పుడు ప్రజలందరికీ అనుమానాలు కలుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరులో మాట్లాడుతూ నకిలీ మద్యం తయారు చేసిన, విక్రయించిన వారికి అదే చివరి రోజు అని చెప్పడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నదని ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఏలూరు లో పట్టుబడ్డ కల్తీ మద్యం రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేసినట్లుగా అర్థమవుతున్నదనీ, స్పిరిట్ తయారుచేసిన కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వంలోని పెద్దల బండారం బయటపడుతుందనీ ఇప్పుడు జనార్దన్ రావు తో వైసిపి నాయకుడు జోగి రమేష్ చెప్పడం చూస్తుంటే ఈ ప్రభుత్వం పై వచ్చిన చెడ్డ పేరును ఇతరులపై వేసే దానికి కుట్ర చేస్తున్నారని అర్థమవుతున్నది కావున ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కచ్చితంగా సిబిఐతో విచారణ చేపట్టాలని సిట్ వల్ల ముఖ్యమైన నేతలు బయటపడతారనీ అమాయకులైన వారిపై కేసును పక్కదోవ పట్టించేదానికి చేస్తున్న కుట్ర స్పష్టంగా అర్థమవుతుందని తెలుస్తున్నట్లు నాగార్జున రెడ్డి తెలిపారు.